ఏకాగ్రతతో పరీక్షలు రాయాలి

బన్సీలాల్ పెట్, మార్చి 19 : ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయాలని, మంచి మార్కులతో ప్రతీ విద్యార్థి పాస్ కావాలని బోయిగూడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.కోటేశ్వర రావు అన్నారు. బుధవారం పదవ తరగతి విద్యార్థులకు ఆయన హాల్ టికెట్లను అందజేసి, ఆల్ ది బెస్ట్ అంటూ శుభాకాంక్షలు తెలిపారు. దాతల సహకారంతో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేశారు. జర్నలిస్ట్ శేషగిరిరావు తన తరపున విద్యార్థులకు పెన్నులు అందజేశారు. పరీక్షల సందర్భంగా విద్యార్థులకు తీసుకోవలసిన జాగ్రత్తలు, కొన్ని ముఖ్యమైన సూచనలు అందించారు. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల వీడ్కోలు సభ జరిగింది.

పైప్‌లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలి

సికింద్రాబాద్, మార్చి 19: ఇందిరా నగర్ కాలనీలో స్ట్రామ్ వాటర్ పైప్‌లైన్ నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలని సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ హేమ అన్నారు. ఇందిరానగర్ రోడ్ నం.3లో జరుగుతున్న స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ పనులను అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ.. దాదాపు రూ.70 లక్షలతో పనులు చేపట్టినట్లు తెలిపారు. త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. అనంతరం స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ కౌశిక్, బీఆర్ఎస్ నాయకులు ఓయూ రాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే తలసానికి సత్కారం..

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం లభించిన నేపథ్యంలో బుధవారం బన్సీలాల్‌పేటకు చెందిన పలువురు ఎస్సీ నాయకులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను వెస్ట్ మారేడ్‌పల్లిలోని కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. బిల్లు ఆమోదం పొందడం పట్ల వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసినవారిలో ఎస్సీ నాయకులు లక్ష్మీపతి, జగదీశ్, శివ, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, జనార్దన్, రాజు, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు. – బన్సీలాల్ పేట్ మార్చి 19

నీటి సరఫరా మెరుగుపరచాలి : ఎమ్మెల్యే తలసాని

బన్సీలాల్ పేట్, మార్చి 19 : బోయిగూడ ప్రాంతంలో కొన్ని రోజులుగా తాగునీటి సరఫరా సరిగ్గాలేక ఇబ్బంది పడుతున్నామని స్థానికులు సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఎత్తైన బస్తీల్లో నీటి ప్రెషర్ తగ్గిందని, అధికారులను కలిస్తే రిజర్వాయర్ నుండి సరఫరా తగ్గిందని జవాబు ఇచ్చారని వారు వివరించారు. దానికి స్పందించిన ఎమ్మెల్యే ..వెంటనే జలమండలి జనరల్ మేనేజర్ వినోద్ కుమార్‌తో ఫోన్‌లో మాట్లాడారు. సమస్యాత్మక బస్తీల్లో పర్యటించి పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బన్సీలాల్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు శివకుమార్, సురేశ్, వినోద్, సురేందర్, వంశీ, ఐడీహెచ్ కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ విద్యార్థులకు కళ్ల అద్దాలు..

సికింద్రాబాద్, మార్చి19: సీతాఫల్ మండి పరిధిలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశామని యూపీఎచ్‌సీ డాక్టర్ ఇషక్ అన్నారు. బుధవారం మెట్టుగూడ డివిజన్ విద్యా విహార్ పాఠశాలలో విద్యార్థులకు కళ్ళ అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఫణి కుమారి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీఈడీ పరీక్షలో జరిగిన తప్పులను సరిదిద్దండి ..

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈడీ పరీక్షల్లో జరిగిన తప్పులను సరిదిద్దాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. ఈ మేరకు కంట్రోలర్ ఆఫ్ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సిలబస్ మారిన పాత సిలబస్‌లో ప్రశ్నాపత్రం ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఇలాంటి తప్పులు ప్రతీ సారి జరుగుతున్నాయని అన్నారు. వసతులు లేకున్నా, సౌకర్యాలు లేకున్నా విద్యార్థులు సహించగలరేమో గానీ ఇక్కడికి వచ్చిన ముఖ్య ఉద్దేశం అయినటువంటి విద్యను నిర్వీర్యపరిస్తే ఊరుకునేది లేదంటూ మండిపడ్డారు. మంగళవారం మధ్యాహ్నం జరిగిన పరీక్షలో సిలబస్ కి ప్రశ్నాపత్రానికి పొంతన లేకుండా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత పెద్ద యూనివర్సిటీలో ఇలా జరగడం విడ్డూరం అని వాపోయారు. అధికారులు విద్యార్థుల పక్షం వహించి వెంటనే విద్యార్థులకు న్యాయం చేసే దిశగా వారి ప్రణాళిక సాగాలని విజ్ఞప్తి చేశారు. అలాగే బాధ్యులను గుర్తించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ ఓయూ అధ్యక్షుడు ధృహన్, కార్యదర్శి శివశంకర్, సిటీ సెక్రటరీ పృథ్వి తేజ, జాతీయ కార్యవర్గ సభ్యులు జీవన్, రాష్ట్ర కార్యసమితి సభ్యుడు, జిల్లా కన్వీనర్ హరి ప్రసాద్, టెక్నికల్ సెల్ ప్రముఖ సుమన్ శంకర్, నాయకులు కోటేశ్, నితీశ్, దినేశ్ పాల్గొన్నారు.

కంట్రోలర్ ఆఫ్‌ది ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ శశికాంత్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

బడ్జెట్‌లో విద్యారంగానికి నిరాశే..

టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి, ప్రధాన కార్యదర్శి వెంకట్

కవాడిగూడ, మార్చి 19: ప్రభుత్వం బుధవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యరంగానికి చేసిన కేటాయింపులు తీవ్ర నిరాశకు గురిచేశాయని టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి, ప్రధాన కార్యదర్శి వెంకట్ అన్నారు. గత సంవత్సరం బడ్జెట్ కంటే రూ.1,816 కోట్లు పెరిగినప్పటికీ మొత్తం బడ్జెట్ చూస్తే అది కేవలం 7.57 శాతమే అన్నారు. గతంలో కంటే 0.2 శాతం పెరిగినప్పటికీ ఈ కేటాయింపులు ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి ఏ మాత్రం సరిపోవన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సాంతకేతిక విద్య, ఉన్నత విద్యారంగాలను బలోపేతం చేస్తామంటూ మొత్తం విద్యారంగాన్ని కలిపి కేవలం 7.57 శాతం కేటాయించడం శోచనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా విద్యారంగానికి 15 శాతం నిధుల కేటాయింపు హామీకి ఆమడ దూరంలోనే ఉందన్నారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకువస్తామని చెబుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో అరకొర కేటాయింపులతో మార్పు ఎలా సాధ్యమవుతుందన్నది ప్రశ్నార్థకంగా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతుందని, మేధావులు, విద్యారంగ శ్రేయోభిలాషులు ప్రభుత్వ విద్యారంగ కేటాయింపుల పెంపు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి విద్యా రంగాన్ని కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో 11600 కోట్ల రూపాయలను కేటాయించడం వీటిని కార్పొరేటర్ సంస్థలకు దారాదత్తం చేసే కుట్రలో భాగమన్న అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గురుకులాలు కేవలం 5లక్షల మంది విద్యార్థులకు విద్యను అందిస్తుండగా ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో దాదాపు 20 లక్షల మంది పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారని చెప్పారు. వీరి సంక్షేమం, సౌకర్యాల పట్ల ప్రభుత్వాలు దృష్టి సారించకుండా అందరికీ సమానమైన విద్య అందించడం సాధ్యం కాదన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆధీనంలోనే అంతరాలతో కూడిన విద్యా విధానం ఉంటడం ఏమాత్రం భావ్యం కాదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి జిల్లాపరిషత్, ప్రభుత్వ, గిరిజన సంక్షేమ పాఠశాలల అభివృద్ధికి నిధులు పెంచాలని వారు డిమాండ్ చేశారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ కు సన్మానం

చిక్కడపల్లి, మార్చి 19: బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లును తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతులమీదుగా ప్రవేశపెట్టడాన్ని హర్షిస్తూ తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజు గౌడ్, వర్కింగ్ అధ్యక్షుడు ఎలియట్టే విజయ్ కుమార్ గౌడ్ మంత్రి పొన్నం ప్రభాకరను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి అన్ని పార్టీల సంపూర్ణ మద్దతును పొందేలా చేయడం అభినందనీయమన్నారు.

సంక్షేమాన్ని విస్మరించిన బడ్జెట్ : ఎంఎన్

ముషీరాబాద్, మార్చి 19: బడ్జెట్ కేటాయింపుల్లో సంక్షేమ రంగాన్ని పూర్తిగా విస్మరించారని బీఆర్ఎస్ గ్రేటర్ నేత శ్రీనివాసరావు ఒక ప్రకటనలో ఆరోపించారు. పెంచుతామన్న పెన్షన్లు, రైతు భరోసా, ఆరు గ్యారంటీలకు కేటాయింపులను పట్టించుకోలేదని విమర్శించారు. మహిళలు, వృద్ధులు, వికలాంగులను పట్టించుకోలేదని ఆరోపించారు. వ్యవసాయ రంగానే పూర్తిగా విస్మరించారని, నగర అభివృద్ధికి నిధులు కేటాయింపులో నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. బట్టి విక్రమార్క బడ్జెట్ పేదలకు శూన్య హస్తం చూపించిందని ఆరోపించారు. ఎన్నికల హామీలను పూర్తిగా విస్మరించారని, ఏ ఒక్క రంగానికి కేటాయింపులు సరిగా లేవని అన్నారు.

అన్ని వర్గాలకు అన్యాయం..

బీఆర్ఎస్ యువ నేత జయ సింహా

చిక్కడపల్లి, మార్చి 19: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో అన్ని వర్గాలకు అన్యాయం చేశారని బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ అన్నారు. బడ్జెట్లో రైతులకు, బీసీలకు, దివ్యాంగులకు కూడా తీరని అన్యాయం జరిగిందన్నారు. ముఖ్యంగా బడ్జెట్‌లో తెలంగాణ ఆడబిడ్డకు తీరని అన్యాయం చేశారని, ఎన్నికల్లో హామీ ఇచ్చిన తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2వేలు, రూ.4వేలు పెన్షన్లు ఊసే లేదన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంపై హర్షం

అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద సంబురాలు జరుపుకుంటున్న నాయకులు

బన్సీలాల్ పేట్ మార్చి 19 : శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పాస్ కావడం తమకు ఎంతో సంతోషకరమని బన్సీలాల్ పేట్ కార్పొరేటర్ హేమలత అన్నారు. బుధవారం జబ్బార్ కాంప్లెక్స్ వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ జంట విగ్రహాలకు పూలమాలలువేసి.. సంబురాలు చేసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణకు గతంలోనే బీఆర్ఎస్ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు అందించిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీపతి, ఫహీం, సనత్‌నగర్ మాదిగ జేఏసీ నాయకులు విజయశంకర్, విజయ్‌పాల్, కృష్ణ, శివ, పర మేశ్,, బి.కృష్ణ, దేవ, శంకర్, శ్రీకాంత్, లక్ష్మీ నారాయణ, రాజు, జనార్ధన్ పాల్గొన్నారు.

మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం

ముషీరాబాద్, మార్చి 19: అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవ చట్టబద్ధతకు ఆమోదం పొందిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ ముషీరాబాద్ నియోజకవర్గం నాయకులు బుధవారం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రోషన్ వినాయకరావు మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గండి కృష్ణ మాదిగ, ముషీరాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి గజ్జల రాజశేఖర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాదిగ అమరవీరుల త్యాగాలు, మంద కృష్ణ మాదిగ సుదీర్ఘంగా అలుపెరగని పోరాట ఫలితంగానే తెలంగాణ అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడం జరిగిందని అన్నారు. చిలక ఎల్లయ్య మాదిగ, ముచ్చనపల్లి రాములు, తొట్ల గోపి, గల్లా నర్సింగరావు, దశరథ్, మీసాల శంకర్, అల్లగూడ సాయిలు, దేశ్ పాండే నాగరాజు, వెంకటయ్య, నరేశ్, కుమారస్వామి, కుమ్మరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులకు పెండింగ్ బకాయిలను చెల్లించాలి..

జేబీఎస్ వద్ద ధర్నా చేస్తున్న ఆర్టీసీ రిటైర్డు ఉద్యోగులు

మారేడ్‌పల్లి, మార్చి 19: ఆర్టీసీ సంస్థలో 35 సంవత్సరాల పాటు విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగుల సంఘం నేతలు కిశోర్ కుమార్, తల్ల ప్రగడ మహేశ్, దుర్గయ్యలు డిమాండ్ చేశారు. ఆర్టీసీలో పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను చెల్లించాలి డిమాండ్ చేస్తూ బుధవారం సికింద్రాబాద్ జేబీఎస్ ఈడీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...2017 పే స్కేల్ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల యూ లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, డీఏ బకాయిలు వెంటనే చెల్లించాలని అన్నారు. విశ్రాంతి ఉద్యోగులను సూపర్ లగ్జరీ, డిలక్స్‌లలో ఉచితంగా ప్రయాణించేందుకు అనుమతించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్ట్ ఉద్యోగుల సంఘం నేతలు కె.ఎం.ఎస్‌రెడ్డి, రాంనర్సయ్య, పత్తి చంద్ర మౌళి, రమణయ్య, ఇప్పల రాములు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఈడీ, సికింద్రాబాద్ పేషీలలో వినతిపత్రం అందజేశారు.

2018 పరిశోధక విద్యార్థుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించండి

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని 2018 బ్యాచ్ పరిశోధక విద్యార్థుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని విద్యార్థులు కోరారు. ఈ మేరకు వారు బుధవారం ఎమ్మెల్యే కోణంనేని సాంబశివరావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ.. ఈ నెల 20లోపు నిర్ణయం ప్రకటించి విద్యార్థులపై ఒత్తిడిని తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల మెస్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు. ప్రైవేట్ కార్పొరేట్ సంస్థల్లో ఫీజు వసూలు చేసినట్లు ఓయూలో సైతం ముక్కు పిండి వసూలు చేయడం తగదని అభిప్రాయపడ్డారు. ఇలాంటి ఫీజులు చెల్లించకుండా సబ్మిషన్ కు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గడువు పొడిగింపు అంశం, మెస్ బకాయిల అంశాలను జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

ఆశ వర్కర్ల వేతనాలు పెంచాలని వినతి..

అడ్డగుట్ట, మార్చి 19: ఆశ వర్కర్ల కనీస వేతనం రూ.18 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం మారేడ్‌పల్లి తహసీల్దార్ భీమయ్య గౌడ్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. సంవత్సరాలుగా ఆశ వర్కర్ల వేతనం అంతంత మాత్రంగానే ఉంటున్నాయని, తద్వారా వారికి పనిభారం పెరిగి ఆర్థిక ప్రయోజనం తక్కువగా కలుగుతుందని వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని ఆశ వర్కర్ల వేతనాన్ని రూ.18 వేలకు పెంచాలని వారు కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ సికింద్రాబాద్ జోన్ నాయకులు అజయ్‌బాబు, మమత, విజయ, రేణుక, ఫాతిమా, విజయలక్ష్మి పాల్గొన్నారు.

అశోక్‌నగర్ కల్చరల్, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సూర్య ప్రకాశ్

చిక్కడపల్లి, మార్చి 19: అశోక్‌నగర్ కల్చర్, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా భాసాని సూర్య ప్రకాశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం అశోక్‌నగర్‌లోని అసోసియేషన్ కార్యాలయంలో ఎన్నికలను నిర్వహించారు. 2025– 2027గాను అధ్యక్షుడిగా సూర్య ప్రకాశ్, ఉపాధ్యక్షుడిగా వైఆర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అంజిబాబు, సంయుక్త కార్యదర్శిగా పద్మావతి, కోశాధికారిగా శివ నాయుడు, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎంవీ సూర్యనారాయణ, హనుమంతరావు, సూర్యనారాయణ, అభయ్, రామ్మూర్తి, నాగలక్ష్మి, తదితరులు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా ఐఎస్ఎన్ మూర్తి, రామ కోటేశ్వరరావు, లలితలు వ్యవహరించారు.

ఎమ్మెల్యే పద్మారావును కలిసిన ఇన్‌చార్జి ఎస్ఈ ఆశలత

జీహెచ్ఎంసీ నార్త్ జోన్ ఇన్‌చార్జి ఎస్ఈగా బాధ్యతలు చేపట్టిన ఆశలత బుధవారం సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పద్మారావు గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఇన్‌చార్జి ఎస్ఈ ఆశలత.. నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిని కలిశారు. – సికింద్రాబాద్/ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 19

సమస్యలు పరిష్కారమయ్యేలా చూడండి..

ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో సుదీర్ఘకాలంగా తక్కువ వేతనాలతో పనిచేస్తున్న తమ సమస్యలు పరిష్కారమయ్యేలా చూడాలని తెలంగాణ స్టేట్ యూనివర్సిటీస్ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ జేఏసీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఎమ్మెల్సీ కోదండరామ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న అన్ని విశ్వవిద్యాలయాల్లో పని చేస్తున్న నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించి ప్రభుత్వంతో మాట్లాడి సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రంథావిష్కరణ..

ముషీరాబాద్, మార్చి 19: కిన్నెర ఆర్ట్ థియేటర్స్, సంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో శ్రీ రమణ అనుగ్రహ తరంగములు సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆచార్య ముదిగొండ శివ ప్రసాద్ పాల్గొని డాక్టర్ మద్దాళి సుబ్బా రావు రచించిన శ్రీ రమణ అనుగ్రహ తరంగములు గ్రంథాన్ని ఆవిష్కరించారు.

క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలి

పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, స్టేషనరీ సామగ్రి అందజేత

కవాడిగూడ, మార్చి 19 : విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని విశ్రాంత లెక్చరర్ కమలాదేశ్‌పాండే సూచించారు. ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాలలోని పదవతరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు రిటైర్డ్ ఇంజినీర్ ఎ.వి.నాగనాథ్ ఆధ్వర్యంలో బుధవారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, తదితర స్టేషనరీ సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉన్నత చదువులకు పునాది వంటిది పదవతరగతి అని, విద్యార్థులు బాగా చదువుకుని ఇందులో ఉత్తీర్ణత సాధించాలన్నారు. డిప్యూటీ ఐఓఎస్ స్వరూపారాణి మాట్లాడుతూ.. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనవకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నరేంద్రయాదవ్, ఉపాధ్యాయులు అన్నపూర్ణ, జయభారతి, పద్మావతి, మంగ, సునీత, శ్రీనివాస్, నిర్వాహకులు ఇందిరా, శ్రేయసి, అలేఖ్య, సునీల్, సీతారాం, పవన్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టేషనరీ, ఎగ్జామ్ ప్యాడ్‌లను అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి

సేవ కార్యక్రమంలో భాగస్వాములు కావాలి

చిక్కడపల్లి : సామాజిక సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నాయిని నరసింహ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం బాగ్‌లింగంపల్లిలోని తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్ 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు, స్టేషనరీని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాయిని ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణిశ్రీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నేత శ్రీనివాస్, సిరిగిరి శ్యామ్, సిరిగిరి కిరణ్, మధు, బాలయ్య, ఫర్వేజ్, వెంకటేశ్, సంతోశ్, కల్పన, అనురాధ, మేరీ, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత స్థాయికి ఎదగాలి.

చిక్కడపల్లి: పట్టుదల, క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని డాక్టర్ విష్ణు ప్రియ అన్నారు. బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు బుధవారం పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్‌లను అందజేశారు. అదే విధంగా విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, స్టేషనరీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విష్ణు ప్రియ మాట్లాడుతూ .. విద్యార్థులకు 10వ తరగతి ఎంతో ముఖ్యమని, మంచి మార్కులు సాధించి ఉన్నత విద్య అభ్యసించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విఠలాచారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ భాష్యం విజయసారథి పురస్కార ప్రదానోత్సవం

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీలోని సంస్కృత అకాడమీలో శ్రీ భాష్యం విజయసారథి పురస్కార ప్రదాన మహోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద భారతి సంస్థ నిర్వాహకులు ఆర్‌వీఎస్ఎస్ అవధానులు మాట్లాడుతూ ..భారతీయ విజ్ఞాన పరంపరపై ప్రసంగించారు. పురస్కారాన్ని కళింగ ఇనిస్టిబ్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ హరే కృష్ణ శతపతికి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ నీలకంఠం, డైరెక్టర్ ప్రొఫెసర్ పెన్నా మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

శాంతియుతంగా నిర్వహించుకోవాలి

ఉస్మానియా యూనివర్సిటీ: బౌద్ధ నగర్ డివిజన్లోని మసీదు కమిటీ ప్రతినిధులతో స్థానిక కార్పొరేటర్ కంది శైలజ బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ..పండుగను శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, మైనారిటీ నేతలు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు సహాయం చేయడానికి ముందుకు రండి..

బొల్లారం, మార్చి 19: పేద విద్యార్థులు ఆర్థిక కారణాలతో విద్యకు దూరం కాకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహాయం చేసేందుకు ముందుకు రావాలని బిజుమల్ల మాధవ సూర్యనారాయణ శర్మ సిద్ధాంతి స్మారక సేవా భారతీ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు బిజుమల్ల బింధు మాధవ శర్మ సూచించారు. బుధవారం తిరుమలగిరిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గత ఏడాది 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన మాలక్ నిహారికా, ఆసిఫా మహబూబ్, గౌరై రేణుకలకు నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందించారు. అలాగే ఉత్తమ విద్యార్థులకు మెమోంటోలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎంతోమంది పేద విద్యార్థులు ఆర్థిక భారంతో చదువును మధ్యలోనే వదలివేస్తున్నారని, దీనివల్ల దేశానికి ఉ